

నాట్స్ అధ్యక్షుడు మందడి శ్రీహరిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

తెలుగుజాతి ఖ్యాతి విస్తరణకు నాట్స్ కృషి: శ్రీహరి

ఎర్రగడ్డ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ నలుదిశలా తెలుగు జాతి ఖ్యాతిని విస్తరించడానికి నాట్స్ కృషి చేస్తోందని నార్త్ అమెరికా తెలుగు సమాఖ్య (నాట్స్) అధ్యక్షుడు మందడి శ్రీహరి అన్నారు. ఎర్రగడ్డలోని కల్యాణ్‌నగర్ వెంచర్ త్రీలో మందడి శ్రీహరిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మోతీనగర్ సమాఖ్య కమ్మ సంఘం నేతలు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతి ఖ్యాతిని విస్తరించి తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను భావితరాలకు అందించాలన్నారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, తెలుగు జాతికి వన్నె తెచ్చేలా అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మనోహర్, కమ్మ సంఘం నాయకులు ఆంజనేయ ప్రసాద్, వెంకటేశ్వరరావు, బాపయ్యచౌదరి, రజిని, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

● మాజీ కార్పొరేటర్ మురళీగౌడ్

పంజాగుట్ట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మురళీగౌడ్ సూచించారు. వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం ఆదివారం ఆయన ఎల్‌ఈడీ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినోద్‌కుమార్, వెంకట్‌రెడ్డి, గౌస్, యాదగిరి, చంద్రమౌళి, వార్డెన్ సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

● మానవ హారం



కేంద్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెరగకుండా తీసుకున్న ఫైనాన్స్ యాక్ట్ చాప్టర్ 5లోని పార్ట్ 4 ను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులు పీవీ నర్సింహారావు మార్గ్‌లో ఆదివారం మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సోమయ్య, నాగేశ్వరరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

- బోరబండ, ఆంధ్రజ్యోతి

ఉప్పల్‌లోని ఓ ఇంట్లో డ్రగ్స్

(5వ పేజీ తరువాయి)

భరత్, రిషబ్‌షెట్టిలు నగరంలోని కస్టమర్స్‌కు రహస్యంగా విక్రయించి సొమ్ము చేసుకునేవారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ చంద్ర, సిబ్బంది అఖిల్, వెంకటేశ్వర్లు సహా.. తన టీమ్‌తో కలిసి ఉప్పల్ పరిధిలో ఓ ఇంటిపై దాడి చేశారు. అక్కడ ఎండీఎంఏ డ్రగ్, గంజాయి కలిగి ఉన్న భరత్, రిషబ్‌షెట్టిలను అరెస్టు చేశారు. వారి నుంచి 13.65 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, 513 గ్రాముల గంజాయి స్వాధీనం చేసున్నారు. నిందితులతో పాటు.. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

హార్స్ రేస్ బెట్టింగ్‌కు వాట్సాప్ గ్రూప్

(5వ పేజీ తరువాయి)

పోవడం, కుటుంబ కారణాలతో నగరానికి వచ్చాడు. మలక్‌పేటకు చెందిన రాజేష్‌కుమార్, విజయవాడకు చెందిన వెంకట్ చౌదరిలతో కలిసి హార్స్ రేస్ బెట్టింగ్‌లు నిర్వహించేవాడు. తర్వాత కాలంలో పంటర్లను ఆకర్షించి, సొంతంగా బెట్టింగ్ నిర్వహించాడు. అంతేకాక 'ఫైన్‌వెల్ ఎంటర్‌ప్రైజెస్' పేరుతో వాట్సాప్ గ్రూప్ రూపొందించి, అందులో బెట్టింగ్‌లు స్వీకరించేవాడు. ఈ గ్రూపులో దేశ వ్యాప్తంగా 105 మంది పంటర్లు సభ్యులుగా ఉండగా, అందులో నగరానికి చెందిన వారు 20 మంది వరకు ఉన్నారు. వాట్సాప్ ద్వారా బెట్టింగ్‌లు తీసుకొని, ఆన్‌లైన్‌లో లావాదేవీలు నిర్వహించేవాడు. ఈ దందాపై పక్కా సమాచారముందుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటీ, జవహర్‌నగర్ పోలీసులు కలిసి దాడి చేశారు. బుకీ నాగేష్‌తోపాటు, పంటర్లు మణికొండకు చెందిన బొర్రా వెంకట్ చౌదరి, కృష్ణానగర్‌కు చెందిన చల్లా రమేష్‌బాబు, సఫిల్‌గూడకు చెందిన సునీల్‌ను అరెస్ట్ చేశారు. నగేష్ బ్యాంకు ఖాతా నుంచి రూ.8.34 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. బ్యాంకు ఖాతాలో ఉన్న 2.47 లక్షలను సీజ్ చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న సొత్తును జవహర్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

వర్మీ కంపోస్ట్ – ఎరువు తయారీ ప్లాంట్ మూసివేత

తిరిగి ప్రారంభిస్తే అన్ని విధాలుగా లాభదాయకం

ఎర్రగడ్డ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని మోడల్ రైతుబజార్‌లో గత సంవత్సరం వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ ప్లాంట్‌ను ప్రారంభించారు. రైతు బజార్‌లోని మొత్తం చెత్తను సేకరించి దానిని రీ సైకింగ్ చేసి కంపోస్ట్ ఎరువుగా మార్చారు. ఆ ఎరువును రైతులు కూడా తీసుకెళ్లారు. ఢిల్లీ నుంచి వచ్చిన పరిశీలక బృందం కూడా ఎరువు తయారీ ప్లాంట్‌ను పరిశీలించింది. కానీ, కొన్ని నెలలకే మూసివేశారు.

చెత్తను ఎరువుగా మార్చాలంటే..

చెత్తను రీ సైకింగ్ చేసి ఎరువుగా మార్చాలంటే అందుకు ఎక్కువ శ్రమ పడాల్సి ఉంటుంది. సిబ్బందితో పాటు నీటి అవసరం కూడా ఎక్కువగా ఉంటుంది. కొన్ని కారణాల వల్ల ఎరువు తయారీ ప్లాంట్ ప్రారంభించిన కొన్ని నెలలకే మూతపడింది. ప్లాంట్ పని చేసినప్పుడు అక్కడ ఎరువు తయారు చేసి రైతులకు కూడా పంపిణీ చేశారు. వారు ఎరువును ఉపయోగించి లాభం కూడా పొందారు. అంతేగాకుండా రైతుబజార్‌లో పోగవుతున్న చెత్తను ఎక్కడికో తరలించే అవసరం లేకుండా అక్కడికక్కడే ఎరువుగా మార్చడం వల్ల రవాణా ఖర్చు తగ్గింది. ప్లాంట్ మూతపడడంతో చెత్తను తరలించడం మళ్లీ మొదలైంది.

తిరిగి ప్రారంభించాలి..

ఎరువు తయారీ ప్లాంట్ కేవలం కొన్ని నెలలు మాత్రమే కొనసాగిన తర్వాత మూతపడడంతో రైతులకు కావాల్సిన ఎరువు అందడం లేదు. రైతుబజార్‌లో పోగవుతున్న చెత్తను ఒక్కోసారి సకాలంలో తొలగించకపోతే రైతుబజార్ అంతా దుర్వాసన వస్తోంది. తిరిగి ఎరువుల తయారీ ప్లాంట్‌ను ప్రారంభిస్తే ఈ సమస్యలేవి ఉండవని అటు రైతులు, ఇటు వినియోగదారులు చెబుతున్నారు. ప్లాంట్ తిరిగి ప్రారంభమైతే ప్రతీ రోజు పోగవుతున్న చెత్త ఎప్పటికప్పుడు వర్మీ కంపోస్ట్ ఎరువుగా మారుతుండడమే కాకుండా ఆ ఎరువును రైతులు కొనడానికి ఉపయోగిస్తారు. ఇళ్లలో పెంచుకునే మొక్కలకూ ఇది ఉపయోగపడుతుంది.



ఎర్రగడ్డ రైతుబజార్



వర్మీ కంపోస్ట్ ఎరువు ప్లాంట్ కోసం కేటాయించిన రైతుబజార్‌లోని స్థలం



చెత్తను ఎరువుగా మార్చడానికి ఉపయోగించే పనిముట్లు

ఎరువుల ప్లాంట్‌ను ప్రారంభిస్తే లాభాలు

రైతుబజార్‌లో ఎరువుల తయారీ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభిస్తే చాలా బాగుంటుంది. గతంలో మాదిరిగా మిషనరీలు కాకుండా కేవలం సిబ్బంది మాత్రమే పనిచేసే విధంగా ఎరువులను తయారు చేస్తే ప్లాంట్‌తో పెద్దగా ఉపయోగం ఉండదు.

- బి.కిరణ్ కుమార్, వినియోగదారుడు, ఎర్రగడ్డ

త్వరలో ప్రారంభించడానికి చర్యలు



ఎర్రగడ్డ రైతుబజార్‌లో వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించడానికి చర్యలు చేపడుతున్నాం. రైతుబజార్‌లో ప్రతీ రోజు 2.5 వేల కిలోల చెత్త పోగవుతుంది. దీనిని వేరేచోటుకు తరలించడానికి రవాణా ఖర్చులు కూడా అవుతున్నాయి. అలా కాకుండా చెత్తను అక్కడికక్కడే వర్మీ కంపోస్ట్ ఎరువుగా మార్చడానికి రైతుబజార్‌లో చర్యలు చేపడుతున్నారు. తిరిగి ప్రారంభించడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అంతేగాకుండా చెత్తతో ఎరువుల తయారీతో పాటు ఎర్రలు ఎర్త్ వామ్స్ ద్వారా కూడా వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయవచ్చు. ఎర్రలు వదిలి పెట్టే మలం ద్వారా వర్మి కంపోస్టు ఎరువు తయారవుతుంది. అందుకు మున్సిపల్ అధికారులు కూడా సహకరించాల్సి ఉంటుంది.

- పి.రమేష్, రైతుబజార్ ఎస్టేట్ అధికారి, ఎర్రగడ్డ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌దే విజయం

● మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్

ఎర్రగడ్డ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయమని మాజీ ఎంపీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. డివిజన్‌లోని ప్రేమ్‌నగర్, ఓల్డ్ సుల్తాన్‌నగర్, ఆనంద్‌నగర్‌కాలనీ, వెంకటేశ్వరకాలనీ, శంకర్‌లాల్‌నగర్, సుల్తాన్‌నగర్, పలు బస్తీలు, కాలనీలలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులను కలిశారు. పార్టీ జూబ్లీహిల్స్ టికెట్ ఎవరికి కేటాయించినా ప్రతి ఒక్కరూ ఆ అభ్యర్థి గెలుపుకు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా మైనారిటీ విభాగం చైర్మన్ మహమ్మద్ మోసిన్‌ఖురేషి, వైస్ చైర్మన్లు మహమ్మద్ సర్దార్, మహమ్మద్ ఖాజా పాషా, సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నేతను కలిసిన మాజీ ఎంపీ..

బోరబండ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సహకరించాలని టీడీపీ సీనియర్ నేత నారాయణస్వామిని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట టీడీపీ నాయకుడు రామచందర్, కాంగ్రెస్ నాయకులు మల్లేష్, మోసిన్ ఖురేషి పాల్గొన్నారు.



టీడీపీ నేత నారాయణస్వామితో మాట్లాడుతున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్

కార్మిక చట్టాలను సవరించాలి

● టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీ మోహన్‌రావు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కార్మిక చట్టాలను సవరించాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీ మోహన్‌రావు డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 26 వేల రూపాయలను వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్ల క్రితం నాటి కార్మిక చట్టాలు ప్రస్తుతం కార్మికులకు శాపంగా మారాయని ఆరోపించారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కార్మికులకు శ్రమశక్తి అవార్డులను ప్రకటించి ప్రోత్సహించారని గుర్తు చేశారు. సంగారెడ్డిలోని సిగాచి కర్మాగార ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా సినీ హీరో నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి చిత్రానికి జాతీయ అవార్డు ప్రకటించడం టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపిందన్నారు. తెలంగాణలో టీఎన్‌టీయూసీ బలోపేతానికి రాష్ట్ర వ్యాప్త కార్మిక ఉద్యమ పోరాటానికి కార్యచరణ చేస్తున్నామని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీ మోహన్‌రావు చెప్పారు.

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

ఎర్రగడ్డ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రాజీవ్‌నగర్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు పీఎస్‌జీ కృష్ణశర్మ పిలుపునిచ్చారు. రాజీవ్‌నగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. కాలనీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు జశ్వంత్‌రెడ్డి, లిఖిత, సాయికిరణ్, హమీద్, మధు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సతీష్, డీసీరెడ్డి, మోహన్‌రావు, వివేకానంద, భుజంగరావు, ఎన్‌ఎస్‌రెడ్డి పాల్గొన్నారు.



రాజీవ్‌నగర్‌లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

బోరబండ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): బోరబండ సైట్-1 కాలనీ అక్బరి మజీదు ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. అక్బరి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లోని రెనోవా ఆస్పత్రి వైద్యులు రోగులకు రక్తపోటు, మధుమేహం, ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. శిబిరంలో దాదాపు 125 మంది పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జహంగీర్, ఉపాధ్యక్షుడు గులాంఅలీ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జుబేర్, కోశాధికారి ఇషాక్, హాఫిజ్ సయ్యద్ అబ్రార్, ఎంఎ సత్తార్, షేక్ షఫీవుద్దీన్, గౌస్ ఖాన్, వైద్యులు నాగార్జున, ఉష, పవన్, అర్షద్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బర్కత్‌పుర, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఏఐ అండ్ ఎంఎల్ డేటా సైన్స్‌లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులకు రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, పాలీటెక్నిక్ డిప్లొమా ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ కోర్సుల్లో శిక్షణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వందకు పైగా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల నుంచి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సులలో శిక్షణ పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికెట్లను జారీ చేస్తామని చెప్పారు. ఈ కోర్సుల వ్యవధి రెండు నుంచి పది నెలల వరకు ఉంటుందని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు 9505800050 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.


మున్నూరుకాపులకు అన్యాయం: లక్ష్మణ్ పటేల్

పంజాగుట్ట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): బీసీ సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, పటేల్ యూత్‌ఫోర్ వ్యవస్థాపకుడు లక్ష్మణ్ పటేల్ ఆరోపించారు. మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ కన్వీనర్ల సమావేశం, ఐటీ, నాన్ ఐటీ ఉద్యోగ మేళా ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ నాయకులు కులాలను కేవలం ఓటు బ్యాంకు గానే వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జేఎన్ వెంకట్, సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మపటేల్, జర్నలిస్టు ఫోరం నాయకులు అరుణ్‌కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకు నోచుకోని రహదారులు



రహమత్‌నగర్‌లోని కూరగాయల మార్కెట్ వద్ద తవ్వి వదిలేసిన రోడ్డు



జవహర్‌నగర్ ప్రధాన రహదారిలో తవ్విన రోడ్డు



శాలివాహన నగర్‌లో రోడ్డు మధ్యలో గుంత

● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. రోడ్లపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో తవ్విన రహదారులకు అధికారులు మరమ్మతులు చేయకుండా అలానే వదిలేశారు. ప్రధానంగా యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్ ప్రధాన రహదారిలో, రహ్మత్‌నగర్ కురగాయల మార్కెట్ రోడ్డులో జూన్ నెలలో యూడీజీ పైపులైన్ కోసం రోడ్డును తవ్వారు. పైపులైన్ వేసి రెండు నెలలవుతున్న రహదారికి మరమ్మతులు చేపట్టలేదు. రహమత్‌నగర్ కూరగాయల మార్కెట్‌లో ఆరు నెలల క్రితం గేట్ వాల్ మరమ్మతుల నిమిత్తం జలమండలి అధికారులు తవ్వి వదిలేసిన రోడ్డుతో ప్రజలు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గణపతి కాంప్లెక్స్ ఎదురు రోడ్డుతో పాటు శాలివాహననగర్ రహదారిలో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి గుంతలమయమైన రహదారులను, తవ్వి వదిలేసిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డుపై మురుగు..



యూసుఫ్‌గూడ శ్రీకృష్ణానగర్‌లోని ఏ- బ్లాక్‌లోని బాలాజీ స్వాట్ షాపు లైన్‌లో ఓ భవనం వద్ద మ్యాన్‌హోల్ నిండి మూడు రోజులుగా మురుగు నీరు రోడ్లపై పారుతోంది. దీంతో స్థానికులు ఆ రహదారిపై వెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

PUBLIC NOTICE

This is to notify the General Public that My Client, Mr. Rajinikanth G, stands aggrieved of the disingenuous and unauthorized actions of a public charitable trust namely 'Bhagwan Sri Balasaibaba Central Trust' **(Trust)** with respect to land in respect to **Sy.No. 104, 105, 106, 107** and **108** of Kondapur Village, Serilingampally Mandal, Rangareddy District. (Trust failed to pay the sale consideration to the IGPA Holder/ Vendor of the Trust, Mr. Thimmayya after purchasing the entire land admeasuring Ac. 85-32 Gts in **Sy.No. 104, 105, 106, 107** and **108** of Kondapur Village and executed a mortgage deed Dated 04.03.1998 in his favour by depositing the **original title deeds of Ac.60-06 Gts** in **Sy.No.104, 105, 106, 107** and entire 108 of Kondapur Village.

However, Trust failed to honor the terms of the Mortgage Deed, aggrieved by the same Mr. Late Thimmayya filed a suit for foreclosure of Mortgage deed Dated 04.03.1998, inclusive of the relief of recovery of possession of suit schedule lands admeasuring Ac.60.06 Guntas in **Sy.Nos. 104/1/A, 104/2/A, 104/1/B, 104/1/C, 104/1/D, 106/A, 106/B, 106/C, 106/D, 107/A, 107/B, 107/C, 108/B, 108/C, 108/D, 108/E** at Kondapur Village, bearing O.S.No. 845 of 2010, and the same is pending before the Hon'ble VI ADJ, R.R District, Kukatpally. The said case is pending adjudication.

Without honoring the terms of the Mortgage deed Dated 04.03.1998 and while **My Client is holding original title deeds of Sy.No. 104 to 108 of Kondapur,** in the year 2000, Trust executed an AGPA's for Ac.43-00 Gts in favour of M/s. Bhupathi Associates and further on representation made by **M/s. Bhupathi Associates,** Prl.Sec, Revenue Department has issued GO.Ms No.45, Dated 06.05.2023 in their favour replacing the name of Trust. Thereafter, in the year 2023, while status quo orders are pending, Trust executed 2 Irrevocable General power of Attorney bearing No. 18158 of 2023 with respect to Ac. 15-29 Gts in **Sy.No. 105 to 108** and Irrevocable General power of Attorney bearing No. 894/B-IV/2023, Dated 13.10.2023 for land admeasuring Ac.57-32 Gts in **Sy.No. 105 to 108** of Kondapur in favour of Phoenix Living Space Pvt Ltd. My Client filed writ petitions challenging the same before the Hon'ble High Court of Telangana bearing **W.P. No. 3384** of **2024** and **W.P.No. 3695** of **2024.**

My Client reliably learnt that Trust, **M/s. Bhupathi Associates and Phoenix Living Spaces Pvt Ltd, Mandava Prabhakar Rao,** and others in **collusion with each other are engaging and entering into agreements** with third parties while the ownership of M/s. Bhupathi Associates and Phoenix Living Spaces Pvt Ltd are under challenge in **W.P. No. 3384 of 2024 and W.P.No. 3695** of 2024 along with multiple connected writ petitions challenging the validity of GO.Ms No. 45 and IGPA's issued in favour of Phoenix Living Spaces Pvt Ltd, therefore, My Client, hereby cautions and warns all prospective purchasers, developers, customers, dealers, etc., not to deal **with Trust, M/s. Bhupathi Associates and Phoenix Living Spaces Pvt Ltd, Mandava Prabhakar Rao, and others** in respect to **Sy. No. 104, 105, 106, 107 & 108** of Kondapur Village.

Despite this public notice if any person(s) enters into any agreement or arrangement of any kind shall be entirely at their sole risk as to cost and consequences arising therefrom and My Client reserves the right to initiate appropriate legal proceedings against such prospective purchasers etc.

Sd/- LAKSHMI AISWARYA, Advocate, Ph: +91 9177514671, Email: aiswarya20519@gmail.com
Plot No.99, Sri Vigneshawara Colony, Gandhamguda, K.K.Nagar Phase-2, Hyderabad-500091

వైభవంగా శ్రావణమాస బోనాలు





అమ్మవారికి పూజలు చేసిన మర్రి రాజశేఖరరెడ్డి, గజ్జెల నాగేష్, టి.ఎన్.శ్రీనివాస్

మహంకాళి అమ్మవారికి పూజలు చేస్తున్న జంపన ప్రతాప్

సికింద్రాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అమ్మా బైలెల్లినాదో, తల్లీ బైలెల్లినాదో.... జై మహంకాళి.... జై మహంకాళి... అంటూ మహంకాళి అమ్మవారి ప్రాశస్త్యాన్ని చాటుతూ ఆటపాటలతో కంటోన్మెంట్‌లోని అన్నానగర్ పరిసరాలు భక్తిపారవశ్యంలో ఓలలాడాయి. తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే శ్రావణ మాస బోనాల జాతర ఆదివారం అన్నానగర్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అన్నానగర్ చౌరస్తాలోని అమ్మవారి ఆలయం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బోనాల జాతరకు హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్, మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర రెడ్డి, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్, కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, సాద కేశవరెడ్డి, బి.అనితప్రభాకర్, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్లు టి.ఎన్.శ్రీనివాస్, ముప్పిడి గోపాల్, మాజీ సభ్యుడు దేవులపల్లి శ్రీనివాస్, పీసీసీ కార్యదర్శి ఎస్.రాజేష్‌యాదవ్ తదితరులు బోనాల జాతరలో పాల్గొన్నారు. పోతరాజుల వీరంగం, తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపుతో అన్నానగర్ పరిసరాలు కోలాహలంగా మారాయి. కాగా రసూల్‌పురా బీరప్పగుడి తదితర ఆలయాల్లో కూడా బోనాల జాతర ఘనంగా జరిగింది.



బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



నెత్తిన బోనంతో ఆలయానికి వస్తున్న యువతి



తిరంగా యాత్రలో భాగంగా జాతీయ జెండా పట్టుకుని నినాదాలు చేస్తున్న జె.రామకృష్ణ, యువతీ యువకులు

ఘనంగా తిరంగా యాత్ర

మారేడుపల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ బోర్డు ఐదో వార్డు పరిధిలో కంటోన్మెంట్ మాజీ బోర్డు మెంబర్ జె.రామకృష్ణ అధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర ఘనంగా కొనసాగింది. ఆదివారం 5వ వార్డులోని సంజీవయ్య నగర్, మహాత్మాగాంధీనగర్, వాల్మీకినగర్, వాల్మీకి సమాజ్, సెకండ్ లక్ష్మీనగర్ గుండా సాగింది. అనేక వర్గాల ప్రజలు, బీజేపీ నాయకులు, యువతీ యువకులు స్వచ్ఛందంగా యాత్రలో పాల్గొన్నారు. యువకులంతా జాతీయ జెండా చేతబూని భారత్ మాతాకీ జై.. వందే మాతరం.. డ్రగ్స్ మానండి జీవితాలను ప్రేమించండి అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు కదిలారు. ఈ సందర్భంగా జె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల్లో జాతీయ భావం, డ్రగ్స్ నిర్మూలనపై పట్ల అవగాహన కల్పించేందుకు తిరంగా యాత్ర చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో మల్కాజ్‌గిరి బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ జెవి నర్సింగ్ రావు, నాయకులు విజయానంద్, కో కన్వీనర్ సతీష్, సంతోష్, సచిన్, శ్రవణ్, రాకేష్, టోపి శంకర్, కిరణ్, శంకర్, విజయ్, భూమయ్య, కోటేశ్వర్, వీరేష్, మహేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి



బోయినపల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనలో బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం గత మంగళవారం మధ్యాహ్నం బోయినపల్లి బస్‌స్టాప్‌లో నేషనల్ టీ పాయింట్ హోటల్ సమీపంలో సుమారు 64 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వృద్ధుడు హోటల్ నుంచి బోయినపల్లి బస్‌స్టాఫ్ ఎదురుగా రోడ్డు దాటుతుండగా న్యూబోయినపల్లి ఎక్స్ రోడ్ నుంచి సేఫ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డు వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి వృద్ధుడిని ఢీకొట్టింది. ప్రమాదంలో వృద్ధుడు కిందపడిపోయి తలపై రక్తస్రావం కాగా చికిత్స కోసం అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆ వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఆస్పత్రి వర్గాలు తెలియజేశాయి. కాగా పోలీసుల విచారణలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి బీదర్‌కు చెందిన డి.ఆకాష్‌గా గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రమాదం జరిగిన రోజు విధుల్లో ఉన్న బ్లూ కోట్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సి.శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలు

బౌద్ధనగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : అఫ్జల్‌గంజ్‌లో నగర గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన బోనాల ఉత్సవాలకు ఆదివారం వారాసిగూడ, సీతాఫల్‌మండి నుంచి వారాసిగూడ గంగపుత్ర సంఘం, మహిళ గంగపుత్ర సంఘం సభ్యులు భారీగా తరలివెళ్లారు. బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, నాయకులు మద్దెర్ల శ్యాంసుందర్, రాజలింగం, ఎర్రబోయిన మల్లేష్, ముఠా గణేశ్, పాక గాలేష్‌లతో పాటు మహిళలు బోనాలను ఎత్తుకుని ఉత్సవాలకు తరలివెళ్లారు.

ఈ రోడ్డు దాటేదెలా?

- వాహనదారులు సురక్షితంగా రోడ్డు దాటడానికి ఏర్పాటుచేసిన పెలికాన్ సిగ్నల్స్
- పట్టించుకోని వాహనదారులు
- అవగాహన కల్పించని అధికారులు

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన రహదారులను దాటడానికి పాదచారుల కోసం పెలికాన్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. ఇవి ప్రధానంగా వేగంగా వచ్చే వాహనాల నుంచి రక్షణ కోసం ఏర్పాటు చేసింది.

పెలికాన్ సిగ్నల్ అంటే...

పాదచారులు రోడ్డు దాటాలంటే రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన స్థంభానికి ఉన్న బటన్‌ను నొక్కితే రోడ్డుపై ఉన్న సిగ్నల్ లైట్స్‌లో ఎర్రలైట్ వెలిగి వాహనాలు ఆగే విధంగా చేస్తుంది. పాదచారులు రోడ్డు దాటాక వాటంతట అవే ఎర్రలైటు పోయి ఆకుపచ్చ లైట్ వస్తుంది. ఆకుపచ్చ లైట్ రాగానే వాహనాలు తిరిగి ప్రయాణాన్ని కొనసాగిస్తాయి. దీని వలన పాదచారులు రోడ్డును సురక్షితంగా దాటతారు. గతంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద, సర్దార్ పటేల్ రోడ్డులోని వెస్లీ డిగ్రీ కళాశాల వద్ద, మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆసుపత్రి లాంటి అధికంగా రద్దీ ఉండే కొన్ని ప్రాంతాలలో ఈ పెలికాన్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు.

ఏర్పాటు చేయడం వరకే...

సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయడం వరకే తమ పాత్ర అన్నట్లు అధికారులు పెలికాన్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ఇక్కడి ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాలనే ధ్యాస కూడా అధికారులకు లేదు. కిమ్స్ ఆసుపత్రి వద్ద కానీ సర్దార్ పటేల్ రోడ్డులో కానీ వేగంగా వచ్చే వాహన చోదకులకు అక్కడ పెలికాన్ సిగ్నల్స్ ఉన్నాయన్న విషయం కూడా తెలియదు. దీని వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సర్దార్ పటేల్ రోడ్డులోనైతే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని ఎన్నో ఏళ్లుగా ప్రజల నుంచి డిమాండ్ ఉంది. గతంలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు కానీ అవి అటకెక్కాయి. అప్పటి వరకు పాదచారులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు పెలికాన్ సిగ్నల్స్‌పై ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.



కిమ్స్ ఆసుపత్రి వద్దనున్న పెలికాన్ సిగ్నల్స్.. రెడ్ లైట్ చూపుతున్నా పట్టించుకోని వాహనదారులు



ఎస్పీ రోడ్డులో వాహనాలకు అడ్డంగా వెళుతున్న మహిళ

పెలికాన్ సిగ్నల్స్ ఎంతో అవసరం



పాదచారులు రోడ్డు దాటాలంటే ఎక్కడ ఏ వాహనం వచ్చి గుద్దుతుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాలి. నిర్భయంగా పాదచారులు రోడ్డు దాటాలంటే ఈ సిగ్నల్స్ ఎంతో అవసరం. వేగంగా వాహనాలను నడిపే వారికి ఎక్కడ పెలికాన్ సిగ్నల్స్ ఉన్నాయో ముందుగానే అవగాహన కలిగేలా తగిన ఏర్పాట్లను చేయాలి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద రైలు ఎక్కాలనే తొందరలో పాదచారులు అడ్డగోలుగా రోడ్డు దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇష్టారీతిన రోడ్డు దాటకుండా డివైడర్లను, పెలికాన్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి. అందుకోసం అధికారులు. ప్రజాప్రతినిధులు తగిన ప్రణాళికలను రూపొందించాలి.

- జలందర్ గౌడ్, స్వచ్ఛంద సేవకుడు

అవయవదానంపై అవగాహన పెరగాలి : ఎంపీ ఈటల



రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌత్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ శ్రీవాస్తవ, మోహన్ ఫౌండేషన్ సీఈఓ రఘురాం



విజేతలకు మెడల్స్‌ను అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : మనిషి జీవితం తర్వాత మరో జీవితం ఇవ్వగల అవయవదానంపై అందరికీ అవగాహన పెరగాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ప్రపంచ అవయవదానం దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్డు పీవీ మార్గ్‌లోని సంజీవయ్య పార్క్ వద్ద మోహన్ ఫౌండేషన్ అధ్వర్యంలో గ్లోబల్ ఈవెంట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిప్పాన్ ఎక్స్‌ప్రెస్ సంయుక్తంగా నిర్వహించిన 5కే, 10కే విభాగాల్లో రన్ నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌత్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ శ్రీవాస్తవ, మోహన్ ఫౌండేషన్ సీఈఓ రఘురాంలు రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ అవయవదానంపై అవగాహన పెంచడానికి మోహన్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం మోహన్ ఫౌండేషన్ సీఈఓ రఘురాం మాట్లాడుతూ ఈ రన్‌లో రెండువేలమందికి పైగా రన్నర్స్, సాధారణ పౌరులు పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమాన్ని మాక్స్ ప్రోటీన్, డాక్టర్.రెడ్డిస్, మేఘవి వెల్నెస్ స్పా, బాడీ ఆర్మరైట్, బెనఫిక్, జో ఆర్మీ, వాక్‌ఫిట్, హైఫైవ్ ట్రైబ్, జర్మెటీన్ హాస్పిటల్స్ వీఎస్ఎం ఎంటర్‌టైన్‌మెంట్స్, డెకాథ్లాన్ - సికింద్రాబాద్, తాజ్ హోటల్స్, స్నాప్‌వెల్త్, మేవ్‌మెంటిజం, కార్నిటోస్, అక్షయకల్ప, అంపుల్ రీచ్ ప్లాషిఫై, అల్కలైన్, వర్క్ ఇండియా, గ్రీన్ మాటర్ తదితర సంస్థలు ఈ రన్‌కు భాగస్వాములుగా మద్దతు ఇచ్చాయి.



పతకాలతో క్రీడాకారులు

సెయిలింగ్‌లో తనూజ-శ్రవణ్‌కు పసిడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హుస్సేన్‌సాగర్‌లో జరిగిన సెయిలింగ్ రెగెట్టా పోటీల్లో తెలంగాణ సెయిలర్లు తనూజ-శ్రవణ్ జోడీ పసిడి పతకంతో మెరిసింది. 420 మిక్స్‌డ్ కేటగిరీలో తనూజ-శ్రవణ్ జంట అగ్రస్థానం దక్కించుకుంది. ఆప్టిమిస్ట్ మెయిన్ ఫ్లీట్ బాలికల విభాగంలో షేక్ రమీజా బాను స్వర్ణం దక్కించుకుంది. విజేతలకు లెఫ్టినెంట్ జనరల్ నీరజ్, వీఎస్ఎం కమాండెంట్ అర్జున్ పతకాలను ప్రదానం చేశారు.

హార్స్ రేస్ బెట్టింగ్‌కు వాట్సాప్ గ్రూప్

(5వ పేజీ తరువాయి)

పోవడం, కుటుంబ కారణాలతో నగరానికి వచ్చాడు. మలక్‌పేటకు చెందిన రాజేష్‌కుమార్, విజయవాడకు చెందిన వెంకట్ చౌదరిలతో కలిసి హార్స్ రేస్ బెట్టింగ్‌లు నిర్వహించేవాడు. తర్వాత కాలంలో పంటర్లను ఆకర్షించి, సొంతంగా బెట్టింగ్ నిర్వహించాడు. అంతేకాక 'ఫైన్‌వెల్ ఎంటర్‌ప్రైజెస్' పేరుతో వాట్సాప్ గ్రూప్ రూపొందించి, అందులో బెట్టింగ్‌లు స్వీకరించేవాడు. ఈ గ్రూపులో దేశవ్యాప్తంగా 105 మంది పంటర్లు సభ్యులుగా ఉండగా, అందులో నగరానికి చెందిన వారు 20 మంది వరకు ఉన్నారు. వాట్సాప్ ద్వారా బెట్టింగ్‌లు తీసుకొని, ఆన్‌లైన్‌లో లావాదేవీలు నిర్వహించేవాడు. ఈ దందాపై పక్కా సమాచారమందుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటీ, జవహర్‌నగర్ పోలీసులు కలిసి దాడి చేశారు. బుకీ నాగేష్‌తోపాటు, పంటర్లు మణికొండకు చెందిన బొర్రా వెంకట్ చౌదరి, కృష్ణానగర్‌కు చెందిన చల్లా రమేష్‌బాబు, సఫిల్‌గూడకు చెందిన సునీల్‌ను అరెస్ట్ చేశారు. నగేష్ బ్యాంకు ఖాతా నుంచి రూ.8.34 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. బ్యాంకు ఖాతాలో ఉన్న 2.47 లక్షలను సీజ్ చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న సొత్తును జవహర్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

ఉప్పల్‌లోని ఓ ఇంట్లో డ్రగ్స్

(5వ పేజీ తరువాయి)

భరత్, రిషబ్‌షెట్టిలు నగరంలోని కస్టమర్స్‌కు రహస్యంగా విక్రయించి సొమ్ము చేసుకునేవారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ చంద్ర, సిబ్బంది అఖిల్, వెంకటేశ్వర్లు సహా.. తన టీమ్‌తో కలిసి ఉప్పల్ పరిధిలో ఓ ఇంటిపై దాడి చేశారు. అక్కడ ఎండీఎంఏ డ్రగ్, గంజాయి కలిగి ఉన్న భరత్, రిషబ్‌షెట్టిలను అరెస్టు చేశారు. వారి నుంచి 13.65 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, 513 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో పాటు.. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

క్రీడాకారులకు ఆదర్శం.. మాస్టర్స్ అథ్లెటిక్స్



జింఖానా గ్రౌండ్స్‌లో రాష్ట్రస్థాయి మాస్టర్స్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మర్రి లక్ష్మణ్ రెడ్డి, జంపన ప్రతాప్



విజేతలకు పతకాలను అందజేస్తున్న కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, జంపన ప్రతాప్, ప్రభుకుమార్ గౌడ్, మర్రి లక్ష్మణ్ రెడ్డి

- రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ క్రీడలు ప్రారంభం

బోయినపల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : మాస్టర్స్ క్రీడాకారుల్లో ఇంకా క్రీడా జోష్ తగ్గకుండా అలుపెరుగని క్రీడాస్ఫూర్తిని చాటుకుంటూ నేటి యువ క్రీడాకారులకు మాస్టర్స్ అథ్లెటిక్స్ ఆదర్శంగా నిలుస్తున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ ఆఫ్ సీనస్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, గౌరవ అతిథులుగా కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, జాతీయ మాస్టర్స్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్. ప్రభుకుమార్ గౌడ్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ బోయినపల్లి చీఫ్ ప్యాట్రన్ జంపన ప్రతాప్‌లు పాల్గొని మాస్టర్స్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు.

ఈ క్రమంలో ఎమ్మెల్యే 800 మీటర్ల పరుగు పోటీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో 30 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలకు నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులను ఆయన అభినందించారు. క్రీడలకు వయస్సుతో సంబంధం లేదని, దీనివల్ల మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి పెరుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం పలు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు కంటోన్మెంట్ సీఈఓ పతకాలను ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు పైబడిన మాస్టర్స్ క్రీడా మైదానంలో పరుగులు పెట్టడం అందరిని విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి లక్ష్మి, సభ్యులు మునిరాజ్, సునిల్‌లతో పాటు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన మాస్టర్స్ క్రీడాకారులు, కోచ్‌లు, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బండ చెరువు వాకింగ్‌ట్రాక్ వద్ద ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టంను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేంకుమార్

వాకింగ్ ట్రాక్ వద్ద లైటింగ్ సిస్టం ప్రారంభం

మల్కాజిగిరి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని బండచెరువు వాకింగ్ ట్రాక్ వద్ద ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టంను కార్పొరేటర్ ప్రేంకుమార్ ఆదివారం ప్రారంభించారు. హార్టికల్చర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో సుమారు రూ.30 లక్షలతో అత్యాధునికంగా ఏర్పాటు చేసిన ఈ లైటింగ్ వ్యవస్థ వాకర్లతో పాటు నిత్యం చెరువు ప్రాంతానికి వచ్చే వారికి ఎంతో శోభాయమానంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ సూపర్‌వైజర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమేష్‌సింగ్, బీకే శ్రీనివాస్, సత్యనారాయణ, సంపత్‌రావు, పెంటయ్య, ప్రభాకర్‌గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

ఓయూ పాలనా పదవుల్లో మహిళలకు ప్రాధాన్యం

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): పరిపాలన వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఉస్మానియా విశ్వ విద్యాలయం పలు పాలనా పదవుల నియామకాలను ప్రకటించింది. ఈ నియామకాలతో విశ్వవిద్యాలయ పరిపాలన బృందం మరింత సమర్థవంతంగా పని చేయనుంది. ఈ దఫా పాలనా పదవుల్లో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మహిళలకు ప్రాధాన్యత కల్పించారు. విశ్వవిద్యాలయం కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తున్న ప్రొఫెసర్ రవీంద్రనాథ్ మూర్తి పదవీ కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (యూసీఈ), విద్యుత్ ఇంజినీరింగ్ విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.సుశీలను మలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ (ఎంఎంటీటీసీ) అసోసియేట్ డైరెక్టర్‌గా నియమించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ జె.లలితను ఎంఎంటీటీసీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియామకమైంది. ఈ మేరకు నియామక పత్రాలను వైస్-చాన్స్‌లర్ ఆదివారం అందజేశారు.



నియామక పత్రం అందజేస్తున్న వీసీ

మహిళలు, పిల్లల రక్షణపై స్పెషల్ ఫోకస్

- షీ టీమ్స్ ఆధ్వర్యంలో 96 డెకాయి ఆపరేషన్స్
- పాఠశాలల్లో సురక్షా కవచ్ కార్యక్రమం
- వివరాలు వెల్లడించిన డీసీపీ సృజన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లల రక్షణ కోసం సైబరాబాద్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని డీసీపీ సృజన కరణం పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఇంటా,బయట పిల్లలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సైబరాబాద్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేకంగా పనిచేస్తోందన్నారు. గత నెల 28 నుంచి ఆగస్టు 2 వరకు షీ టీమ్స్ 96 డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి 47 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు 22 ఫిర్యాదులు వచ్చాయని, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌లో 24 కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించి భార్యాభర్తల గొడవలకు పరిష్కారం చూపామన్నారు.

విద్యార్థుల భద్రతకు సురక్షా కవచ్

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చిల్డ్రన్ అండ్ యూత్ సేఫ్టీ ఫోరం ఆధ్వర్యంలో సురక్షా కవచ్ కార్యక్రమం నిర్వహించామని డీసీపీ తెలిపారు. పాఠశాల విద్యార్థుల భద్రత నేపథ్యంలో సైబరాబాద్ పరిధిలో తొలిసారి ఈ కారక్రమాన్ని చేపట్టి పలు అంశాలపై అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా శారీరక భద్రత, సైబర్ భద్రత, మానసిక ఒత్తిడి, రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సేఫ్టీ అంశాలపై నిపుణులు విద్యార్థులకు సూచనలు చేసినట్లు తెలిపారు. స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.